31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 13 జూన్ 2026 పేజీలు : 8

## 'హేట్‌గా లవ్ హుజురాబాద్'వార్తకు స్పందన

**స్పందించిన మునిసిపల్ కమిషనర్ కిషన్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 12 :** హేట్ గా లవ్ హుజురాబాద్ అని చురకలు దినపత్రిక కరీంనగర్ జిల్లా ఎడిషన్ లో ఇటీవల ప్రచురితమైన వార్తకు మునిసిపల్ కమిషనర్ కిషన్ స్పందించారు. పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న లవ్ హుజురాబాద్ సింబల్ వద్ద ఉన్న చెత్తా చెదారాన్ని వెంటనే తొలగించి సుందరీ కరణ పనులు చేయాలని ఆయన పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పారిశుద్ధ్య సిబ్బంది సూపర్వైజర్ ప్రతాపరాజు ఆధ్వర్యంలో అక్కడ చెత్త తొలగించే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ స్పందనను పలువురు అభినందిస్తున్నారు.



# ఢిల్లీ మూటలకు డబ్బులున్నాయ్...

# కాని రైతులకే లేవా?

- "హిట్లర్ పాలన" అంతం చేస్తాం
- మేడిగడ్డ కు ఇప్పుడు మరమ్మతులా? ఇన్నాళ్లు ఏం చేసారు?
- రేవంత్ మాజీ కావడం ఖాయం
- మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ శాసనసభ పక్ష ఉపనేత, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జూన్ 12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీకి మూటలు పంపేందుకు, పక్క రాష్ట్రాల ఎన్నికలకు, హెలికాప్టర్ కొనేం దుకు, కోట్లాది రూపాయలతో కొత్త క్యాంపు కార్యాలయాలు నిర్మించుకునేం దుకు డబ్బులు ఉన్నాయని, కానీ రైతు లకు రైతుబంధు, రైతు బీమా ఇచ్చేం దుకు డబ్బులు లేవని మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ శాసనసభ పక్ష ఉపనేత, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శిం చారు. శుక్రవారం జమ్మికుం టలో ఎం పి ఆర్ గార్డెన్లో జరిగిన బి ఆర్ ఎస్ సభ్య త్వ నమోదు సన్నాహక సమావేశం ఎమ్మె ల్యే పాడి కౌశిక్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. దీనికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వొడి తల సతీష్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బండ శ్రీని వాస్ హాజరుకాగా.. ముఖ్య అతిథిగా హరీష్ రావు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా అయన కాంగ్రెస్ ప్రభుత్వం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శనా స్త్రాలు సంధించారు. కాంగ్రెస్ అంటేనే.. కరప్షన్, కమీషన్ అని, ఎన్నికల్లో చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. రైతులకు నీళ్లు, కరెంట్, ఎరువులు ఇవ్వడం లేదని, ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని అన్నారు. ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు రూ.2500 ఇవ్వడం లేదని, రైతుబంధు ఎగ్గొట్టారని, రైతుబీమా అమలు చేయడం లేదని, రేవంత్ రెడ్డికి రైతులకు ఇవ్వడానికి మనసు లేదని అన్నారు. రేవంత్ రెడ్డి తనకు తాను హిట్లర్ గా చెప్పుకుంటు న్నారని, కానీ హిట్లర్ పాలన అంతం చేయడమే.. ప్రజల లక్ష్యమని అన్నారు.

**కరోనాలోనూ రైతు బంధు ఇచ్చాం.. ఇప్పుడేమైంది?**

నాడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కరో నా కష్టసమయంలో, నోట్ల రద్దు సమ యంలోనూ రైతులకు, ప్రజలకు సంక్షేమ పథకాలు ఆపలేదని, కష్ట కాలంలోనూ డబ్బులు రైతుల అకౌంట్లలో వేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేసీఆర్ 16 సార్లు 74 వేల కోట్ల -2లో



## రైతుల కోసం పోరాడతా

- కార్యకర్తలకు అండగా ఉంటా
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 12 :** హుజురాబాద్ రైతాంగం కోసం మడమ తిప్పని పోరాటం చేస్తానని వారి సమస్యల సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని ఎం పి ఆర్ గార్డెన్ లో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. హుజురాబాద్ ప్రాంతంలో 80% రైతులు సీడ్ పండిస్తున్నారని కానీ 20% మంది మాత్రమే మామూలు వరి ధాన్యం పండిస్తున్నారని తెలిపారు. ఆ 20% వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేక పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన మక్కలను కూడా జమ్మికుంట మార్కెట్కు తీసుకువస్తే కొనుగోలు చేయలేదని తాను అధికారులను నిలదీస్తే అప్పుడు కదిలారని అన్నారు. హుజురాబాద్ రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎంతవరకైనా పోరాడతానని స్పష్టం చేశారు. హుజురాబాద్ ప్రాంత రైతులకు ప్రభుత్వం యూరియా కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకున్నట్టుగా అధికారికంగా ప్రకటించాలని లేకుంటే ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నాయకులను వదిలిపెట్టేది లేదని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. హుజురాబాద్లో బి ఆర్ ఎస్ పార్టీ బలంగా ఉందని -2లో

### యూసుఫ్‌నగర్‌లో హైమాస్ లైట్స్

## ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు





**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 12 :** కోరుట్ల మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో ఎస్‌డీఎఫ్ (రాణఖీ) నిధుల ద్వారా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్‌ను తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన వెలుతురు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో హైమాస్ లైట్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయించి, పనులు పూర్తి చేయించిన అనంతరం ఆయన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేపా ఆధ్వర్యంలో సీనారేకు ఘననివాళి




**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట జూన్ 12 :** తెలంగాణ రాష్ట్ర ప్రముఖ కవి జ్ఞాన పీట అవార్డు గ్రహీత కళా ప్రపూర్ణ డాక్టర్ సి. నారాయణ రెడ్డిగారి 9వ వర్ధంతి సందర్భంగా రేపా ఎల్లారెడ్డి పేట్ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి వారు తెలుగు సాహితీ రంగానికి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేపా సభ్యులు ముత్యాల వెంకట్ రెడ్డి ముత్యాల శ్రీనివాస్ రెడ్డి పారిపల్లి రాం రెడ్డి కోల బాపురెడ్డి గుండాడి వెంకట్ రెడ్డి వంగాల దేవరెడ్డి నేవూరి వెంకట నర్సిహ్మారెడ్డి యమగౌండ బాల్ రెడ్ యమగౌండ కిష్టారెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## టిఆర్ఎస్ పార్టీలోకి మారేపు భూశంకర్, అంజమ్మలను ఆహ్వానించిన కవితక్క



**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట జూన్ 12 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పాత్రికేయుడు మా రేపు భూశంకర్ ను మారేపు అంజమ్మ ను టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీలోకి టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆహ్వానించారు. హైదరాబాదులోని కవితక్క నివాసంలో తాము కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీలో అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తామని కష్టపడి పార్టీని బలోపేతం చేస్తామని మా రేపు భూశంకర్ మారేపు అంజమ్మలు తెలిపారు. హైదరాబాదులోని కవితక్క నివాసంలోని కలిసి కవితక్కకు పూల గుచ్చం ఇచ్చి శాలువా కప్పి సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని కవితక్క నేతృత్వంలో బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డలంతా ఏకం కావాలని కలిసికట్టుగా ఉండి బీసీ బిల్లులపై పోరాటం చేసి సాధించుకోవాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాబోయే సీఎం కవితక్క అని వారు కొని ఆడారు.

## రైతుల కోసం పోరాడతా



**మొదటి పేజీ తరువాయి...**స్థానిక ఎన్నికల్లోను గులాబీ పార్టీ సత్తా చాటిందని ఇక్కడి కార్యకర్తలకు కేసిఆర్ కేటీఆర్ హరీష్ రావు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు అన్ని బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోని జరిగాయని అన్నారు. గడచిన రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హుజురాబాద్ కు చేసింది ఏమి లేదని విమర్శించారు. తాము ఎన్నికల హామీలపై నిలదీస్తే కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ప్రభుత్వ కేసులకు భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీ మూటలకు డబ్బులున్నాయ్... కానీ రైతులకే లేవా?

**మొదటి పేజీ తరువాయి....** రూపాయల రైతు బంధు వేశారని గుర్తు చేసా రు. కానీ రేవంత్ రెడ్డి ఒకసారి రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టారని, అలాగే ఐదెకరాలు ఉన్న రైతులకు ఇవ్వలేదని, మొత్తంగా ఇప్పటివరకు 20 వేల కోట్ల రైతుబంధు ఎగ్గొట్టి.. రుణమాఫీ చేశానం టూ అబద్దాలాడుతు న్నారని విమర్శిం చారు. ఎన్నికల్లో చెప్పక పోయినా. కేసీఆ ర్ ఎన్నో కార్యక్రమాలు అమలు చేసారని అన్నారు.

**ఉచిత కరెంట్‌కు ఉరి - డిస్కం పేరిట కరెంటు కుట్రలు**

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ప్రత్యేక డిస్కం ఏర్పాటు చేసి, దానికి సోలార్ పవర్కు లింగ్ చేసి పొలాలను ఎండబెట్టి రైతులకు నష్టం చేసే ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. తాను సభకు వస్తుంటే.. పెద్దపాపయ్యపల్లికి చెందిన దయాకర్ రెడ్డి పదకొండు గంటలు కూడా కరెంట్ రావడం లేదని చెప్పాడని అన్నారు. ఒకవేళ సోలార్ కు డిస్కం ను లింక్ చేస్తే.. కరెంట్ ఐదారు గంటలు కూడా రాదని, రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఇందుకోసం జీవో నెంబర్ 8 కూడా ఇప్పటికే విడుదల చేసారని, ఇక ఉచిత కరెంట్ కు రేవంత్ రెడ్డి ఉరి పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు.

**రేవంత్ రెడ్డి మాజీ కావడం ఖాయం**

ఢిల్లీలో కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఉంది ఓడిపోయారని, అలాగే ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, స్టాలిన్ కూడా ఓటమి చెందారని, ఇక తదుపరి రేవంత్ రెడ్డి వంతని అయన కూడా ఓటమి చెందుతారని హరీష్ రావు జోస్యం చెప్పారు. ప్రజలకు, రైతులకు స్పష్టత వచ్చిందని, కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని ఎక్కడికి వెళ్లినా చెప్తున్నారని అన్నారు. ఆశ, కృతజ్ఞతకు మధ్య తేడాను ప్రజలు గుర్తించారని, కేసీఆర్ అన్ని ఇచ్చారనే కృతజ్ఞత ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చూసి ఆశపడ్డారని, కానీ మోసపోయామని పశ్చాత్తాప పడుతున్నారని అయన తెలిపారు. రేవంత్ రెడ్డి బి ఆర్ ఎస్ కు ప్రతిపక్ష హోదా దక్కదని చెప్తున్నారని, అయన మాట్లాడింది వాస్తవమేనని, బి ఆర్ ఎస్ అధికారపక్షానికి వస్తుందని హరీష్ రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తిట్లకు ఇళ్లల్లో టీవీలు పెట్టాలంటే. మహిళలు, పిల్లలు భయపడుతున్నారని చురకలంటించారు. జల కాలుష్యం, వాయు కాలుష్యానికి తోడు.. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ధ్వని కాలుష్యం సృష్టిస్తున్నారని హరీష్ రావు ఎద్దేవా చేసారు. రేవంత్ రెడ్డి దేవుని మీద ఒట్లు



పెట్టి ఎన్నికల హామీలు ఇచ్చి ఎగ్గొట్టారని విమర్శించారు.

**మేడిగడ్డపై నిర్లక్ష్యం..**

మేడిగడ్డకు మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. కాళేశ్వరం కూలిపోయిందని ప్రచారం చేసారని, తాజాగా తుమ్మిడిహట్టి నుండి సుందిళ్లకు నీటిని పంపింగ్ చేస్తామని చెప్తున్నారని, సుందిల్ల కాళేశ్వరంలో భాగం కాదా ? అని హరీష్ రావు ప్రశ్నించారు. రెండేళ్ల క్రితమే.. మేడిగడ్డకు మరమ్మతులు చేస్తే.. రైతులకు ఇబ్బందులు తప్పేవని, కేసీఆర్ వర్షాలు పడినా పడకపోయినా రైతులకు ఇబ్బంది ఉండొద్దని.. కాళేశ్వరం నిర్మించారని, డిజైన్ చేసారని గుర్తు చేసారు. కాళేశ్వరం అంటే.. కేవలం మేడిగడ్డ కాదని, మూడు బ్యారేజీలు, 17 రిజర్వాయర్లు, 203 కిలోమీటర్ల టన్నెళ్లు, 19 సబ్ స్టేషన్లు అన్ని అయన మరోసారి స్పష్టం చేసారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో 2021-22 లోనే ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని అయన స్పష్టం చేసారు. మేడిగడ్డ మరమ్మతులు ఇప్పుడు మొదలు పెడితే.. ఎప్పుడు పూర్తవుతుందని, ఎన్నినో ప్రమాదం పొంచి ఉన్న తరుణంలో మరో ఏడాది సమయం మరమ్మతులకు పట్టే అవకాశం ఉందని అన్నారు.

**కేసీఆర్ కు హుజురాబాద్ అంటే.. ప్రేమ**

కేసీఆర్ కు హుజురాబాద్ అంటే ఎంతో ప్రేమ అని, అందుకే ఇక్కడినుండి దేశంలోనే పేరు పొందిన దళిత బంధు, రైతు బంధు వంటి కార్యక్రమాలకు ఇక్కడి నుండే శ్రీకారం చుట్టారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇక్కడ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున జరిగిందని, నాడు ఉప్పల్ లో, జమ్మికుంటలో రైల్ రోకోలో భాగంగా ఢిల్లీకి వెళ్తున్న రైళ్లకు కూడా అపారని, ఎంతో మంది ఉద్యమ కారులపై కేసులు నమోదయ్యాయని గుర్తు చేసారు. హుజురాబాద్ బి ఆర్ ఎస్ అడ్డా అని, ఇక్కడ జరిగిన అన్ని ఎన్నికల్లో బి ఆర్ ఎస్ గెలిచిందని అన్నారు.

**ఆన్ లైన్లో సభ్యత్వం**

ఇకపై ఆన్ లైన్ ద్వారా బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం ఉంటుందని, ఇందుకోసం పార్టీ ఒక ప్రత్యేకమైన యాప్ రూపొందించిందని తెలిపారు. ప్రతి బూతుకు ఇద్దరి చొప్పున సభ్యత్వం కోసం శిక్షణ ఇస్తున్నామని, వారు ప్రజల వద్దకు వెళ్లి వారి ఇష్టానుసారం సభ్యత్వం ఇస్తారని వివరించారు. ఆన్ లైన్లో వారి వివరాలు నమోదు చేస్తారని, అలాగే సభ్యత్వ ఫీజు కూడా ఆన్లైనులోనే చెల్లించాలని తెలిపారు. సభ్యత్వం తర్వాత బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు.

**కేసులకు భయపడొద్దు**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల హామీల గురించి ప్రశ్నిస్తూ ఉంటె.. జీర్ణించుకోలేక ఆయనపై కేసులు పెడుతున్నారని, అలాగే కార్యకర్తలపై కూడా కేసులు పెడుతున్నారని, వేధిస్తున్నారని మంత్రి హరీష్ రావు ఆరోపించారు. కార్యకర్తలు భయపడొద్దని, వారికి పార్టీ అండగా ఉంటుందని, ఇప్పుడు పని చేస్తున్న వారిని తప్పకుండా గుర్తిస్తామని, అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ లెక్కలు తేలుస్తామన్నరు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందని, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. డంపింగ్ యార్డు పై తమ్ముడు కౌశిక్ రెడ్డి ఉద్యమించారని నిత్యం ప్రజా సమస్యలపై కౌశిక్ రెడ్డి పోరాడుతున్నారని ప్రశంసించారు. ఈ సభలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగూరి దిలీప్, గందె శ్రీనివాస్, తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, తాళ్లపల్లి శ్రీనివాస్, కట్కూరి మల్లా రెడ్డి, క్రషర్ రవీందర్ రావు, ఎడవెల్లి కొండల్ రెడ్డి, ఇరుమళ్ల రాణి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిపో కార్యదర్శిగా గంధం రమేష్

### డిపో కార్యదర్శిగా గంధం రమేష్

**మంథని, జూన్ 12 (చురకలు ప్రతినిధి):** టి.జి.ఎస్.ఆర్.టి.సి ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంథని డిపో ఆవరణలో నిర్వహించిన సాధారణ సమావేశంలో నూతన డిపో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉద్యోగుల సంక్షేమం, కార్మిక హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, సంస్థ అభివృద్ధి లక్ష్యంగా కొత్త కమిటీ బాధ్యతలు చేపట్టింది. నూతన కమిటీలో చైర్మన్‌గా ఎం.ఏ. ఖాదర్, అధ్యక్షుడిగా వై. ఎస్. రెడ్డి, డిపో కార్యదర్శిగా గంధం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ఉపాధ్యక్షులుగా ఎం. నర్సయ్య, టి. సత్యం, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఆర్. రవితేజ, కోశాధికారిగా బి. రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా ఎం.డి. సర్వర్ పాషా ఎన్నికయ్యారు. మహిళా కార్యదర్శు లుగా పి. పార్వతమ్మ, టి. మంజుల, ఎ. కోమల, ప్రచార కార్యదర్శిగా ఎం.డి. అంజాద్ ఖాన్, సహాయ కార్యదర్శులుగా ఈ. శ్రీనివాస్, కె. నరేష్, జె. సుధాకర్, పి. రాజలింగు, జి. రాజేశం, ఈ. ప్రేమ్‌రాజ్ ఎన్నికయ్యారు. సభ్యులుగా టి. మహేందర్, కె. రాజేందర్ ఎన్నిక కాగా, డెలిగేట్లుగా ఎన్.ఎం. మోహన్, జి. సతీష్ కుమార్, కె. రవీందర్, ఐ. నర్సయ్య, బి. ఆనందం, ఎ.కె. మూర్తి, ఎ. కర్ణాకర్, బి. రాకేష్, కె. శంకర్ ఎన్నికయ్యారు. అలాగే మంథని డిపో నుంచి ఎంప్లాయీస్ యూనియన్ కరీంనగర్ రీజియన్ కమిటీ సమన్వయ సభ్యులుగా ఎం.డి. కుతుబుద్దీన్, వేల్పుల చంద్రమౌళి ఎన్నికయ్యారు. ఈ సందర్భం గా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వై.ఎస్. రెడ్డి, డిపో కార్యదర్శి గంధం రమేష్ మాట్లాడుతూ ఉద్యోగుల సమ స్యల పరిష్కారం, సంక్షేమం, సంస్థ అభి వృద్ధి కోసం అందరినీ కలుపుకొని సమష్టిగా పనిచేస్తామని తెలిపారు. యూ నియన్ నాయకులు, సభ్యులు నూతన కమిటీకి అభినందనలు తెలియజేస్తూ వారి నాయకత్వంలో ఉద్యోగుల హక్కు లు, సంక్షేమం మరింత బలోపేతం అవు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్ రీజియన్ టి.జి.ఎస్.ఆర్.టి.సి ఎంప్లాయీస్ యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి బి. కొమురయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# రామ రామ..! గ్యాస్ కష్టాలేందీ మామ..!!

**-ఆ ఏజెన్సీ తీరు అంతే.. కష్టమర్లతో కస్సుబుస్సు**
**-గ్యాస్ బుకింగ్‌లో అష్టకష్టాలు**
**-బుక్ అయ్యాక క్యాన్సిల్ మెసేజ్**
**-వినియోగదారులకు "సంతోష"మెక్కడ**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్, 12 :** మామ...గ్యాస్ బుక్ చేసినవాయే, అచ్చిందా. ఏం గ్యాసో ఏమో అల్లుడు.. మా కొడుకు బుక్ చేసిండు, మెసేజ్ అచ్చిందట. టైమ్ పడుతదే... కొన్ని రోజులయినంక బుడ్డి అత్తదట్నే అన్నాడు. బుడ్డి అచ్చింది దిక్కులేదు గానీ... క్యాన్సల్ అయిందని ఇంకో మెసేజ్ అచ్చిందట. ఆడ వోయి అడిగితే మాకు సంబంధం లేదన్నట్లు మాట్లాడుతున్నారట. ఈ ముచ్చట ఒక ముసలాయన గ్యాస్ కోసం పడుతున్న తిప్పలకు నిదర్శనం.బావ గ్యాస్ బుడ్డి అచ్చిందాయే. నేను బుక్ చేసిన... జర టైమ్ పట్టేటట్టుంది. అంతదాకా నీ సిలిండర్ బుడ్డి వాడుకుందామని అడుగుతున్నా.అయ్యో...బామ్మర్ది, నేను బుక్ చేసి 15 రోజులు అయిపాయే. ఇగ వత్తదనుకున్న సమయానికి క్యాన్సల్ అని మెసేజ్ అచ్చింది బామ్మర్ది. ఏం జేసుడో అర్థమయితలేదు.ఏజెన్సీ వాళ్లను అడిగితే మాకు తెల్వదంటున్నారు. ఎవరికి కంప్లైంట్ జేసుడో సమజయితలేదు. ఇది ఒక మధ్యతరగతి



కుటుంబీకుడి ఆవేదన.కోరుట్లలోని శ్రీరామ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వినియోగదారుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఏ ఒక్కరినీ కదిలించిన గ్యాస్ కష్టాల గురించే ముచ్చట్లు. అగో మీకు గ్యాస్ అచ్చిందా...మేము 20 రోజుల యే బుక్ చేసి మాకు ఇంక రాకపాయే. ఎక్కడ చూసినా గిసోంటి ముచ్చట్లే వినిపిస్తున్నాయి. గ్యాస్ బుక్ చేసినా కూడా సరఫరా సరిగా లేక నానా ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. అదలావుంటే బుక్ అయిన తర్వాత కొన్ని రోజులకు క్యాన్సిల్ అని మెసేజ్ రావడం మరో తలనొప్పిగా మారుతోంది.ఇంత జరుగుతున్నా కూడా శ్రీరామ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు చీమకుట్టినట్టయినా లేదనే టాక్ నడుస్తోంది. వినియోగదారుల తిప్పలతో మాకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కోకొల్లలు. కొద్దోగొప్పో అవగాహన ఉన్నోళ్లు పోయి అడిగితే కస్సుబుస్సు మంటూ ఫైర్ అవుతున్నారట. ఇక ఏమీ తెలియని అమాయకుల పట్ల మరింత దురుసుగా ప్రవర్తిస్తున్నారనేది బహిరంగ మార్కెట్లో వినిపిస్తున్న మాట.సాంకేతిక



లోపమో.. ఇంకేదో గానీ... బుక్ చేశాక క్యాన్సిల్ మెసేజ్ వచ్చిన తమకు సాయం చేసే విధంగా మాట్లాడాలి గానీ,కసురుకోవడమేంటనేది వినియోగదారుల ప్రశ్న. శ్రీరామ గ్యాస్ ఏజెన్సీ యజమానుల తీరు పట్ల తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొందరు. ఎవరికి ఫిర్యాదు చేసినా మాకేమీ కాదనే రీతిలో సమాధానం ఇస్తున్నారట ఏజెన్సీ నిర్వాహకులు.ఏం చేసుకుంటారో చేసుకోండని అడిగినోళ్లమీద అరుస్తున్నారట.అంతేకాదు మా దగ్గర నచ్చకుంటే... ఇంకో డిస్ట్రిబ్యూటర్‌కు మార్చుకోమని ఉచిత సలహాతో నోరు జారుతున్నారట.ఇటీవల సోషల్ మీడియాలో...లోకల్ వాట్సాప్ గ్రూపుల్లో ఒక వీడియో బాగా వైరల్ అయింది. సామాన్యుడి గ్యాస్ కష్టాలకు అద్దం పట్టే విధంగా ఉన్న ఆ వీడియో శ్రీరామ ఏజెన్సీ అస్తవ్యస్థ తీరును ఎండగట్టే విధంగా ఉంది.తనకు గ్యాస్ అత్యవసరమని ఎంత వేడుకున్నా సదరు ఏజెన్సీ వారు కనికరం చూపలేదట. ఏవో సాకులు చెబుతూ...గ్యాస్ బుడ్డి ఇవ్వకుండా బాగా సతాయించారనేది ఆ వీడియో సారంశం.పైగా ఇంకో డిస్ట్రిబ్యూటర్‌కు మార్చుకుంటే తానే సాయం చేస్తానంటూ సాక్షాత్తూ ఆ ఏజెన్సీ యజమాని మాట్లాడిన తీరు తనను మానసిక క్షోభకు గురిచేసిందంటూ గుమ్మడి రమేష్ వీడియో రిలీజ్ చేయడం స్థానికంగా చర్చానీయాంశమైంది.

**– అబ్దుల్ రషీద్, ఎంఐఎం 19 వార్డ్ ఇంచార్జ్ కోరుట్ల,**



శ్రీరామ ఏజెన్సీ లీలలు బయట పడుతున్నప్పటికీ... పౌరసరఫరాల శాఖ అధికారుల జాడేది..? ఆ ఏజెన్సీ పట్ల అంత ప్రేమేందుకు అన్నది అర్థం కావడం లేదు. క్షేత్రస్థాయిలో ప్రజలు గ్యాస్ కోసం తిప్పలు పడుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారా..? శ్రీరామ ఏజెన్సీ తీరు పట్ల ఇదివరకు దినపత్రికల్లో వార్తలు వచ్చాయి. అంతేకాదు జిల్లా అధికారులకు కూడా ఫిర్యాదులు అందాయి. అయినా కూడా చర్యలు తీసుకోకపోవడం కరెక్ట్ కాదు. ఇప్పటికైనా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుంది.. లేదంటే రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళతాము.

## విద్యుత్ అంతరానికి వినియోగదారులు సహకరించాలి

**-ఇబ్రహీంపట్నం విద్యుత్‌శాఖ ఎఈ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (12) :** విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఎఈ సతిష్ శుక్రవారం అన్నారు. ఈసందర్భంగా ఎఈ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని 33 కెవి సబిస్టేషన్ లో రెండవ శనివారం మరమ్మతుల దృశ్య ఉదయం 09:00 గంటల నుండి మధ్యహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయటం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎఈ పేర్కోన్నారు.

## గోధుర్‌లో గ్రామదేవతల పూజలు





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో శుక్రవారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాలక్ష్మి, గోవిందరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురలని, గ్రామానికి ఎలాంటి కీడు జరగకుండా చూడాలని ప్రత్యేక బోనాలను స్వామివారికి ,అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి రాజేష్, ఉపసర్పంచ్ ఓంకారి లక్ష్మణ్ ,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పడాల రాజన్న ,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్‌లో భారీవర్షం

**-ఉక్కపోత నుండి ఉపశమనం**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంతోపాటు పలు చోట్ల శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం ఓ గంటపాటు కురియడంతో ప్రజలు తీవ్రమైన ఎండ, వడగాల్పులు, ఉక్కపోత నుండి ఉపశమనం పొందారు. కొన్నిచోట్ల ఈదురు గాలులకు చెట్లు విరిగి పడడంతోపాటు, రేకుల షెడ్లు గాలికి కొట్టుకుపోయి ప్రజలు ఇబ్బంది పడ్డారు.గతమూడురోజుల క్రితం కొద్దిపాటి వర్షంమాత్రమే కురియడంతో భూమినుండి వచ్చినవేడితో ఉక్కపోతకు గురై తల్లడిల్లారు. శుక్రవారం భారీవర్షం కురియడం నేలతడవడంతోపాటు నీరునిలువడంతో ఒక్కసారిగా వాతావరణం మొత్తం చల్లబడగా ఎండల బాధ తప్పినట్లేనని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయసాగుకు సిద్దమౌతున్న రైతులకు ఈ వర్షం ఊరటనిచ్చింది. నీరునిలిచి వరదలు పారినంతగా వర్షం కురిసినప్పటికి మరో రెండు వర్షాలు ఇలాగే కురిస్తే ఎండలబాధ పూర్తిగా తగ్గిపోయి వాతావరణం చల్లబడి నట్లేనని ప్రజలు పేర్కొంటున్నారు.



# యువకుడి మృతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం, జూన్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని అమ్మకపేట గ్రామ శివారులో ఆర్మూర్ పట్టణానికి చెందిన ఎస్‌డి హాజీ (32),వ్యక్తి జున్ 05 మోర్తాడ్ గ్రామంలో పెయింటింగ్ వర్క్ కోసమని అతని స్నేహితులతో కలిసి మోర్తాడ్ పట్టడానికి వచ్చి పెయింటింగ్ వేస్తుండగా తెది 08 రోజున వారు ఉన్న స్థలం నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళినాడని అతని కోసం గాలిస్తుంటే అతని ఫోన్ స్విచాఫ్ వచ్చిందని తేదీ 11రోజున అమ్మక పేట గ్రామ శివారులోని పరంపోగు గుట్ట వద్ద హాజీ మృతి చెంది ఉన్నాడని అమ్మకపేటి గ్రామానికి చెందిన ఎండి రంజాన్ , పద్దం వెంకటేష్ అనువారు పొలం పనులకు అటువైపు వెళ్లి చూసి పోలీసులకు సమాచారం అందించగా ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్,సర్పంచ్ కాశీరెడ్డి బస్కర్ రెడ్డి లు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి అన్న ఆయన ఎస్ డి ఇర్ఫాన్ తమ్ముడు హాజీ కి మూర్ఛ వ్యాధి ఉందని వడదెబ్బ కారణంగా గాని, మూర్ఛ వ్యాధి వల్ల గాని మరే ఇతర కారణాల వల్ల గాని మరణించి ఉండొచ్చని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనట్లు ఇబ్రహింపట్నం ఎస్ ఐ తెలిపారు.

## ముగిసిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక




**చురకలు ప్రతినిధి,నిర్మల్ , జూన్, 12 :** 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీ నుండి నిర్వహించిన 12 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం నేటితో విజయవంతంగా ముగిసింది.ఈ 12 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, యువత మరియు ప్రజలకు పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలు, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు మరియు ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించబడింది.అలాగే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించేందుకు వ్యాసరచన, ఉపన్యాసం మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించగా, వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు మెమెంటోలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సుశాంత్ సుఖదేవ్ భోబడే, జిల్లా అటవీ అధికారి, నిర్మల్ పాల్గొనగా, నాగిని భాను, అటవీ మండలాధికారి, నిర్మల్, జి. రామకృష్ణారావు, అటవీ క్షేత్రాధికారి, నిర్మల్,ఎం.డి. నజీర్ ఖాన్, ఉప అటవీ క్షేత్రాధికారి, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు హరిత వాతావరణాన్ని అందించేందుకు అందరూ తమ వంతు కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి

## -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 12 :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 1లక్షా 58వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి, గోదాములకు తరలించినట్లు వివరించారు. 1 లక్షా 75 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులు,గోదాములకు తరలించినట్లు పేర్కొన్నారు. 30 వేల మెట్రిక్ టన్నుల జొన్న పంట దిగుబడి రాగా, ఇప్పటికే 20 వేల మెట్రిక్ టన్నుల జొన్న పంటను కొనుగోలు చేశామని, మిగిలిన ధాన్యాన్ని మరో మూడు రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేస్తామని తెలిపారు. పంట కొనుగోలుకు సంబంధించి, డబ్బులను ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయగలిగామని చెప్పారు. రానున్న పంట కాలానికి సంబంధించి రైతులకు ఎరువుల కొరత రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులెవరూ కూడా యూరియా లభ్యతపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, జిల్లా లో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ప్రస్తుతం 10734 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు వారి అవసరాన్ని బట్టి యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని చెప్పారు .ప్రతి ఎరువుల దుకాణం వద్ద ప్రత్యేకంగా ఒక పోస్టరును అందుబాటులో ఉంచుతామని, ఇందులో ఎరువుల ధరలు,తదితర వివరాలు ప్రదర్శించబడతాయని అన్నారు. రైతుల వద్ద ఎరువుల కోసం అధిక ధరలు వసూలు చేస్తే, 8977751754 నంబరును సంప్రదించవచ్చునని వివరించారు. ఎరువుల దుకాణదారులు, రైతుల వద్ద నుంచి అధిక డబ్బులు తీసుకోరాదని హెచ్చరించారు. అధిక డబ్బులు తీసుకునే దుకాణదారులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఇప్పటికే అధిక ధరలకు ఎరువులను విక్రయించిన పలు దుకాణదారులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమవుతు న్నందున, ప్రజలకు ఈ ప్రక్రియపై మీడియా మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశం లో పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్ ఫెడ్ డీఎం మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

## -మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర హెచ్చరిక



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 12 :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర ఆదేశాల మేరకు శుక్ర వారం పట్టణంలోని టిఫిన్ సెంటర్లు, కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారులు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని రూ. 10,000 జరిమానా విధించారు. అలాగే ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయని దుకాణదారులను గుర్తించి,వెంటనే లైసెన్స్‌లను పునరుద్ధ రించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ వి. రాఘవేంద్ర మాట్లాడుతూ, పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిషేధించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే దుకాణాలను సీజ్ చేసే చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపార కార్యకలాపాల ద్వారా వెలువడే చెత్తను తడి, పొడి, హానికర వ్యర్థాలుగా వేరు చేసి, షాపుల వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. లేనిపక్షంలో ఘనవ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఈ తనిఖీల కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రికార్డు అసిస్టెంట్ జగదీష్, జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గులాబీలో నయా జోష్

## -హరీష్ రావు సభ సక్సెస్ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 12 :** హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట పట్టణంలోని ఎం పి ఆర్ గార్డెన్లో శుక్రవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభ విజయవంతం కావడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. చాలా రోజుల తర్వాత హుజురాబాద్ నియోజకవర్గానికి వచ్చిన హరీష్ రావుకు నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి వాహన ర్యాలీ జమ్మికుంటకు చేరుకుంది. కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హరీష్ రావుకు స్వాగతం పలికారు. హరీష్ రావు తన ప్రసంగంతో కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆయన విమర్శనాస్త్రాలు సతించారు. కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఆయన విద్యుత్ అంశాన్ని, మేడిగడ్డ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. వ్యవసాయానికి ప్రత్యేక డిస్కం ఏర్పాటు చేసి రైతులను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని ఆరోపించారు. మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతు పనుల్లోలో తీవ్ర జాప్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రెండున్నర సంవత్సరాలు గడిచాక ఇప్పుడు మరమ్మత్తుల ప్రారంభించారని, ఎల్నినో ప్రభావంతో రైతులు మరింత ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ గులాబీ పార్టీ అడ్డ అని, ఇక్కడ జరిగిన అన్ని ఎన్నికల్లో పార్టీ గెలుపొందిందని అన్నారు. కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కేసులకు భయపడేది లేదని కార్యకర్తలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్ సత్య ప్రకటన వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అక్కడ అన్యాయం జరుగుతోందని దాన్ని కొనుగోలు చేయడం లేదని ఎరువులు సరఫరా చేయడం లేదని ఆరోపించారు. ఏది ఏమైనా హరీష్ రావు పర్యటన స్థానిక నియోజకవర్గంలో గులాబీ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

## తహశీల్దార్ వరప్రసాద్‌కు రైతుల వినతి

### - విక్రయించిన మొక్కజోన్న డబ్బులు రైతుల ఖాతాలో పడేల చూడాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (12) :** రైతులు కోనుగోలు కేంద్రలలో విక్రయించిన మెక్కజోన్న డబ్బులు రైతుల ఖాతాలో పడేల చూడాలని ఇబ్రహింపట్నం మండల కేంద్రం రైతులు శుక్రవారం ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు.రైతులు 50 రోజుల క్రితం విక్రయించుకున్న మెక్కజోన్న డబ్బులు రైతులు ఖాతాలలో పడక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని,వర్షకాలం సీజన్ ప్రారంభం కావటం తో వ్యవసాయ పనులకు విత్తనాలు, ఫర్టీలేజర్,యత్రలకు కావలసిన డబ్బులు అవసరం ఉంటీదని వెంటనే డబ్బులు పడేల చుడలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు బద్దం శ్రీనివాస్ రెడ్డి,గుజ్జుల నర్సరెడ్డి,ఎలిసె పాపన్న,కోరుట్ల రాజరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు లేచిన ఇంటి పైకప్పు, తడిసిన సామాగ్రీ





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె లో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ ఈదురుగాలులతో కురిసిన వర్షానికి రంగు సత్తయ్య రేకుల ఇంటి పైకప్పు లేచిపోవడంతో ఇంటిలోని వస్తు సామాగ్రీ మొత్తం తడిసిపోయి తీవ్ర నష్టం జరిగింది. పేద కుటుంబం కావడం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సత్తయ్య కుటుంబం ఇంట్లోని నిత్యావసర సరుకులు, దాన్యం బెడ్స్ తడిసి రేకులు లేచిపోగా తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అధికారులు స్పందించి పరిస్థితి పరిశీలించి ప్రభుత్వ పరంగా ఆర్థికసహాయం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. గ్రామ సర్పంచ్ దొరిశెట్టి మల్లేశం పలువురు సంఘటన స్థలాన్ని పరిశీలించి నష్టపోయిన కుటుంబస్తులకు మనోధైర్యం కల్పించారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి,కమాన్‌పూర్ జూన్ 12 :** రామగిరి మండలం మాజీ ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్యల కుమారుడు మహేందర్ పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మహేందర్ చే కేక్ కట్ చేయించి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, నాయకులు ఎల్లే రామ్మూర్తి,కొప్పుల గణపతి, సదానందం,కండె పోచం తదితరులు పాల్గొన్నారు.

# నేధూరి దేవయ్య కుటుంబానికి న్యాయం చేయాలి

**-పోలీస్ స్టేషన్కు తహసిల్దార్ కార్యాలయానికి తరలివచ్చిన అక్క పెల్లి గ్రామస్తులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 12 :** ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి గ్రామానికి చెందిన నేదూరి దేవయ్య కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ అక్కపల్లి సర్పంచ్ మాదాసు స్రవంతిబాబు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు వివిధ కులాలకు చెందిన కొందరు అక్క పెల్లి గ్రామస్తులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి అక్కడ తహసిల్దార్ లేకపోవడంతో డిప్యూటీ తహసిల్దార్ కు పోలీస్ స్టేషన్కు వెళ్లి హెడ్ కానిస్టేబుల్ షబ్బీర్ అలీ కి వినతి పత్రాన్ని అందజేశారు.అక్క పెల్లి గ్రామానికి చెందిన నేదూరి దేవయ్యకు నలుగురు కూతుళ్లు ఉన్నారు.వ్యవసాయం చేసుకొని జీవిస్తారు.ఈ మధ్యనే దేవయ్య తాటి చెట్టు పైనుండి జారీ కిందపడి చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.హైదరాబాదులో ని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు,దేవయ్యకు ముగ్గురు అన్నదమ్ములు ఉండగా చిన్న తమ్ముడు రాజు గతంలో అనారోగ్యంతో మరణించాడు.అందరూ పొత్తుల ఉన్న సమయంలోనే అక్క పెల్లి గ్రామానికి చెందిన చెట్కూరి రమేష్ గౌడ్ తండ్రి నారాయణగౌడ్ దగ్గర 75 సర్వే నెంబర్లోని వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి దాన్ని కులపెద్దల సమక్షంలో వాటాలుగా తేదీ 27 - 11- 2012 తేదీన పంచుకున్నారు. తమ నాన్నగారి వాటా కింద మా నాన్నగారి రెండో తమ్ముడు అయినా నేదూరి శ్రీనివాస్కు 1లక్ష 10వేల రూపాయలు నగదు చెల్లించామని నగదు చెల్లించినప్పటికీ తమకు రావలసిన వాటా వ్యవసాయ భూమిని శ్రీనివాస్ ఇవ్వడం లేదు మా తండ్రిగారి పేరుపై పట్టా మార్పిడి చేయకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు కన్నీటి పర్యంతమయ్యారు.ఈ విషయంపై గ్రామస్తులు కుల పెద్దలు పంచాయతీ నిర్వహించిన శ్రీనివాస్ వినకుండా మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వచ్చిన పెద్ద మనుషులను కూడా దూషిస్తున్నాడని అలాగే ఆడపిల్లమైన మా అక్క చెల్లెలను బూతులు తిట్టుకుంటూ బెదిరిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు.తేదీ 12-06 - 2026 రోజున ఉదయం అందాద 8:30 గంటల ప్రాంతంలో భూమిని దున్నటానికి వెళ్ళగా మా నాన్నగారి తమ్ముడు నేదూరి శ్రీనివాస్ తమను భూమిని దున్ననివ్వకుండా బూతులు తిట్టుకుంటూ ఆడపిల్లల మైన మమ్ముల్ని చంపుతానని బెదిరించి పంపినాడని అతనితో తమకు ప్రాణభయం ఉందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రీనివాస్ పై చట్టరీత్యా చర్యలు తీసుకుని తమకు రావలసిన వ్యవసాయ భూమి వాటా పట్టా మార్పిడి చేసి మాకు న్యాయం చేయాలని నేదూరి దేవయ్య కూతుర్లు నేదూరి అనుష నేదూరి దివ్య నేదూరి శృతి నేదూరి సంధ్య కోరుతున్నారు.

# ప్రభుత్వ విప్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ బాపు

**-పలు సమస్యలు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరిన గాంధీ బాపు**



**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డి పేట జూన్ 12 :** రాజన్న సిరిసిల్ల జిల్లా:వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి పలు సమస్యలు పరిష్కరించాలని కోరిన కరీంనగర్ పార్లమెంట్ కో-ఇంచార్జ్ కొండూరి గాంధీ బాపు.... వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం మరియు ఎల్లారెడ్డిపేట మండలంలో రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు కలిసి జాయింట్ సర్వే నిర్వహించాలని అసలు ఏదీ రెవెన్యూ ల్యాండ్ అని, ఫారెస్ట్ ల్యాండ్ ఏది అని సర్వే చేసి నిర్ధారించాలని, రైతులను మరియు గ్రామస్తులను భయాందోళనకు గురి చేయవద్దని తెలిపారు.ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులలో ఎల్ నినో తీవ్రరూపం దాల్చుతున్న కారణం గా మొక్కలు నాటడం కరెక్ట్ కాదని, ఫారెస్ట్ ల్యాండ్ సర్వే చేసి అడవులను ఏ విధంగా పచ్చదనం చేయాలని నిర్ణయం తీసుకోవాలని తెలిపారు, మల్కపేట రిజర్వాయర్ నుండి సముద్ర లింగాపూర్ కు వస్తున్న కెనాల్ నుండి గుండారం చెరువులోకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులోకి నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మూడు అంశాలపై ఆది శ్రీనివాస్ తో కొండూరు గాంధీ బాపు చర్చించారు, ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని రైతులకు గ్రామ ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా వారి సంక్షేమమే అభివృద్ధి ధ్యేయంగా నడుచుకుంటూ అధికారుల కు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

# ‘టీఏవీఐ’తో 75 ఏళ్ల వంటేరు మల్లయ్యకు పునర్జన్మ

**-వివరాలు వెల్లడించిన మలక్‌పేట్ యశోదా హాస్పటల్ వైద్య బృందం**




**చురకలు ప్రతినిధి, హనుమకొండ, జూన్ 12 :** తీవ్రమైన గుండె వాల్వ్ వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 75 ఏళ్ల వృద్ధుడికి హైదరాబాద్‌లోని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యాధునిక, అత్యంత అరుదైన ‘ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్’ (TAVI) ప్రక్రియ ద్వారా విజయవంతంగా చికిత్స అందించి నూతన జీవితాన్ని ప్రసాదించారు.హనుమకొండ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా వైద్యులు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన వంటేరు మల్లయ్య (75) అనే వృద్ధుడు తీవ్రమైన ‘కాల్సిఫిక్ అయోర్టిక్ స్టెనోసిస్’ (గుండె వాల్వ్ కుంచించుకుపోయి రక్తప్రసరణ ఆగిపోయే వ్యాధి) సమస్యతో శ్వాస తీసుకోలేక, ఛాతీ నొప్పితో యశోదా ఆసుపత్రిని ఆశ్రయించారు. వయసు రీత్యా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయడం ప్రమాదకరం కావడంతో, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. వెంకట్ రెడ్డి బి. ఆధ్వర్యంలో వైద్య బృందం శస్త్రచికిత్స లేకుండా ‘టీఏవీఐ’ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు.చికిత్సలో కోత లేని వైద్యం, ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా, కేవలం కాథెటర్ ద్వారా ‘మెరిల్ మైవాల్’ కృత్రిమ అయోర్టిక్ వాల్వ్‌ను అమర్చారు.మెరుగైన ఫలితం, వాల్వ్‌పై ఉన్న ఒత్తిడి (గ్రేడియెంట్) 70 mmHg నుంచి 9 mmHgకు తగ్గి, గుండె పనితీరు తక్షణమే మెరుగైంది. వేగంగా రికవరీ,ఎటువంటి శస్త్రచికిత్సా నంతర సమస్యలు లేకుండా రోగి వేగంగా కోలుకున్నారు.సీనియర్ జనరల్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్‌డా. కృష్ణమోహన్ రెడ్డి.జి సమన్వయంతో రోగి ఇతర ఆరోగ్య సమస్యలను (డయాబెటిస్, రక్తపోటు) నియంత్రిస్తూ ప్రత్యేక పర్యవేక్షణ అందించారు.పూర్తి ఆరోగ్యవంతుడైన రోగిని వైద్యుల సూచనలతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. వృద్ధుల్లో ప్రాణాపాయంగా మారేవాల్వ్ సమస్యలకు ‘టీఏవీఐ’ ఒక అద్భుత ప్రత్యామ్నాయమని డా.వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.యశోదా ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌చిదుర మాట్లాడుతూ ..తెలంగాణలో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ, స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్స్ సేవలకు తమ ఆసుపత్రి అంతర్జాతీయ ప్రమాణాలతో అగ్రగామిగా నిలుస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్వో వాసుకిరణ్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పదిర బ్రిడ్జి వద్ద ఇసుక ట్రాక్టర్ బోల్తా

**-తృటిలో ప్రాణాలతో క్షేమంగా బయటపడిన ట్రాక్టర్ డ్రైవర్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 12 :** ఎల్లారెడ్డిపేట మండలం పదిర బ్రిడ్జి వద్ద శుక్రవారం ఉదయం 11:00గంటల ప్రాంతంలో ప్రమాద వశత్తు ఇసుక ట్రాక్టర్ బోల్తా పడింది.ఈ ఘటన నుండి తృటిలో ట్రాక్టర్ డ్రైవర్ స్వామి ప్రాణాలతో క్షేమంగా బయటపడ్డాడు,దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు, ఇసుక ట్రాక్టర్ హారిదాస్ నగర్ మూల వాగు నుండి ఇసుకను ఎల్లారెడ్డిపేట తరలిస్తుండగా పదిర బ్రిడ్జి వద్ద జంపులల్లో స్టీరింగ్ పట్టుకొని వన్ సైడ్ గుంజడంతో పల్టీ కొట్టినట్లు ట్రాక్టర్ యజమాని సద్దిమహేందర్రెడ్డి చెబుతున్నాడు .పల్టీ కొట్టిన ట్రాక్టర్‌ను ఇసుక ట్రాలీని జెసిబి సహాయంతో పైకి ఎత్తారు. అనంతరం అట్టి ట్రాక్టర్ను పోలీసులు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ తరలించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# మహిళా ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన డిఎస్పి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 12 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు మేరకు సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి,రాచర్ల గొల్లపల్లి లో శుక్రవారం విచారణ చేపట్టారు, గొల్లపల్లి గ్రామానికి చెందిన వాసు గౌడు అనే వ్యక్తి పై పద్మ అనే మహిళ ఇచ్చిన పిర్యాదు మేరకు డిఎస్పి నాగేంద్ర చారి శుక్రవారం విచారణ జరిపారు, అక్కడ గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ షబ్బీర్ అలీ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# డ్రైనేజీలు మరమ్మతులు చేయండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 12 :** రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ కాలనీలోని సింగరేణి క్వాటర్లలో గల డ్రైనేజీలకు వెంటనే మరమ్మతులు చేయాలని సింగరేణి అధికారులను కార్పోరేటర్ దేవనపల్లి చక్రపాణి సింగరేణి అధికారులను కోరారు.ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, మేయర్ మహంకాళి స్వామి సహకారంతో 18వ డివిజన్ పరిధిలోని ఉన్న సింగరేణికి సంబంధించిన ఏరియాలోని....ఇందిరానగర్,లక్ష్మీ నగర్ లోని డ్రైనేజ్ లను సింగరేణి అధికారులకు 18 వ డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి పరిశీలించడంజరిగింది.ఈ సందర్భంగా మురుకునీరు నిల్వ ఉండడం,కుడిపోయిన కాలువలు,కాలువలు లేని ప్రాంతాల వల్ల దుర్వాసన వెదజల్లుతూ స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరడం జరిగింది.సివిల్ అధికారులు డీజీఎం బాలరాజు,వినయ్ సార్‌లు స్పందించి వెంటనే చేపిస్తాం అని మాట ఇవ్వటం జరిగింది.

# రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలి

**-రాజకీయాల్లో మహిళలను లాగడం సరికాదు**

**-పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు**



**చురకలు ప్రతినిధి, మంథని,జూన్ 12 :** రాజకీయాల్లో విమర్శలు హుందాగా,ప్రజా సమస్యలు మరియు అభివృద్ధి అంశాలపై ఉండాలని, రాజకీయాలతో సంబంధం లేని మహిళలను వివాదాల్లోకి లాగడం సరికాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఇటీవల రామగుండంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలు, అనంతరం రాజాగృహంలో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో చేసిన ఆరోపణలను ఖండిస్తూ శుక్రవారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయిలి శ్రీనివాస్.జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షుడు మంథని రాకేష్, ఎస్సీ సెల్ మంథని డివిజన్ ఉపాధ్యక్షులు మంథని సమ్మయ్య,మాజీ సర్పంచులు చంద్రు రాయమల్లు, మంథని కర్ణ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జిమాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎలాంటి నేర చరిత్ర లేని, మంచి విలువలు కలిగిన కుటుంబం నుంచి వచ్చిన నాయకుడని పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.రాజ్యాంగం గురించి మాట్లాడే వారు అందులోని లౌకికవాదం,సమానత్వం వంటి విలువలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు.రాజకీయాల్లో కుల,మత ప్రస్తావనలు అనవసరమని,పదేపదే వ్యక్తిగత విమర్శలకు దిగడం వల్ల రాజకీయ నాయకుల విలువే తగ్గిపోతుందని పేర్కొన్నారు.పదేపదే “మూడు ఓట్లు” అంటూ మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించడం సమంజసం కాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.“ఆ మూడు ఓట్ల వల్ల మంథని నియోజకవర్గానికి ఏమైనా నష్టం జరిగిందా?అభివృద్ధి ఆగిపోయిందా?”అని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిని కుల ప్రస్తావనలతో విమర్శించడం తగదన్నారు.మా నాయకుడు చేసిన తప్పు ఏమిటి? పెద్ద కులంలో పుట్టడమేనా? అని ప్రశ్నించిన వారు, పెద్ద కులంలో జన్మించినప్పటికీ అన్ని కులాలు,మతాలు, వర్గాలను కలుపుకుని ముందుకు సాగే విశాల హృదయం కలిగిన వ్యక్తి శ్రీధర్‌బాబు అని కొనియాడారు. కుల, మత భేదాలకు అతీతంగా అందరికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రజాసేవ చేస్తున్నారని పేర్కొన్నారు.రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేని మహిళల పేర్లను ప్రస్తావించడం సరికాదని అన్నారు. వ్యక్తిగత, కుటుంబ అంశాలను రాజకీయాల్లోకి లాగడం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. మంథని నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.కుల,మత,వర్గ భేదాలకు అతీతంగా ప్రజలందరికీ సేవలంది స్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కోసం మంత్రి శ్రీధర్‌బాబు పేరును ప్రస్తావిస్తూ విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు, ఏకవచన సంబోధనలు రాజకీయ సంస్కృతికి మంచివి కావని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవించాలని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ విలేకరుల సమావేశం లో సర్పంచులు లక్కాకుల సత్యనారా యణ,నాగుల రాజయ్య, తోట పోశయ్య, పంతంగి లక్ష్మణ్, మాజీ ఎంపిటిల పోరం అధ్యక్షులు ఉదరి శంకర్, మాజీ సర్పంచులు ఎరుకల మధు, దోరగొర్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, మైనార్టీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండి సల్మాన్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లికిరణ్ గౌడ్, బీసీ సెల్ మంథని టౌన్ ప్రధాన కార్యదర్శి కందుకూరి రామ్మూర్తి, నాయకులు కన్న వేణి రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

# స్వచ్ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జూన్ 12 :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాలమేరకు ఈ నెల 13 వ తేదీ శనివారం నిర్వహించనున్న స్వచ్ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి కోరారు. భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హై స్కూల్ మైదానంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించడం సమాజం యొక్క బాధ్యత అని అన్నారు.స్థానిక ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి, పాఠశాలల పరిశుభ్రత అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.సమాజంలోని ప్రతి వ్యక్తి పాఠశాలల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తే భావితరాలకు మెరుగైన విద్యా వాతావరణం అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, టిఫిన్ బైటక్ కన్వీనర్ తిప్పబత్తిని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, పట్టణ మాజీ కౌన్సిలర్ నల్ల సుమన్, సీనియర్ నాయకులు, సెంట్రల్ ఫిలింబోర్డ్ మెంబర్ సబ్బని రమేష్, కొలిపాక శ్రీనివాస్,నరాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రైతు కర్ణకొండ శ్రావణికి ఉత్తమ రైతు పురస్కారం

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 12 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సహకారంతో నెన్నెల్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు శ్రీమతి కర్ణకొండ శ్రావణి వ్యవసాయ రంగంలో విశేష ప్రతిభ కనబరిచి అధిక దిగుబడులు సాధించినందుకు గాను సిఆర్ఐ పంప్స్ ఉత్తమ రైతుపురస్కారాన్ని అందించింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సందర్భంగా రాజేంద్రనగర్‌లో నిర్వ హించిన కార్యక్రమంలో ఈ పురస్కారా న్ని రైతు శ్రావణి కి అందజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సాంకేతిక మార్గదర్శకత్వం, శిక్షణలు, క్షేత్రస్థాయి సలహాలు, నిరంతర సహకారంతో ఆమె వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించి విశేష ఫలితాలు సాధించారు. కర్ణకొండ శ్రావణి రైతులు



స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు.

## నేడు బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గస్థాయి సమన్వయ కమిటీ సమావేశం

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 12 :** బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసి క్వార్టర్ నెంబర్ 3 లో శనివారం ఉదయం 9 గంటలకు బిఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనమండలి సభ్యులు నారదాసు లక్ష్మణ్, టీబీజీకేఎస్ నాయకులు మిరియాల రాజిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. సమన్వయ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గుర్తుతెలియని అస్తిపంజరం లభ్యం



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 12 :** మంచిర్యాల జిల్లా మందమరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగపల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం గుర్తు తెలియని యువకుని అస్తిపంజరం లభ్యమయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సారంగపల్లి గ్రామానికి చెందిన మేకల కాపరి కేశవగేని బాలయ్య శుక్రవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో మేకలు మేపడానికి అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కుళ్ళిపోయి అస్తిపంజరం పడి ఉండడానికి గమనించాడు. భయాందోళనకు గురైన బాలయ్య వెంటనే విషయాన్ని గ్రామ సర్పంచ్ బచ్చలి రామునకు తెలిపారు. సర్పంచ్ ద్వారా విషయం తెలుసుకొని సారంగపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పుప్పాల సవ్య ఘటన స్థలానికి చేరుకుని తలభాగం (పుర్రె), చేతులు, కాళ్ళ ఎముకలు మాత్రమే మిగిలి ఉన్న అస్తిపంజరాన్ని గుర్తించారు.మృతదేహం పక్కన లేత నీలం రంగు ప్యాంటు, ధరించిన బెల్టు ఉంది. మృతదేహంపై మాంసం లేకుండా అస్తిపంజరంగా మారడంతో అడవి జంతువులు మృతదేహాన్ని తినేసి ఉంటాయని భావిస్తున్నారు.ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి సవ్య మందమరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.అటవీ ప్రాంతంలో క్లూస్ టీంతో ఆధారాలు సేకరిస్తున్నారు.

## నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వినోద్



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 12 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 27వ వార్డు (రాంనగర్ బస్తి) లో రూ 13.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. మునిసిపాలిటీల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం పట్టణంలోని అన్ని వార్డులలో రూ కోటి44 లక్షల వ్యయంతో చేపట్టే రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్, మున్సిపల్ అధ్యక్షురాలు దావ స్వాతి రమేష్, కౌన్సిలర్ భేతి శ్రావణ్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాల్టా చట్టానికి తూట్లు..ప్రభుత్వ ధనం వృధా...

**-లక్షలు ఖర్చుచేసి చెట్లను పెంచుడెందుకు.. నరుకుడెందుకు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 12 :** పర్యావరణాన్ని కాపాడడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం అమలు చేయాలనుకున్న వాల్టా చట్టాన్ని కొందరు తూట్లు పొడుస్తున్నారు. దీంతో లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనం వృధా అవుతుంది. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి మొక్కలు పెంచి మొక్కలు నాటి వృక్షాలైన తరువాత ఎల్లారెడ్డిపేట మండలంలో వివిధ గ్రామాలలో చెట్లను ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే విచ్చలవిడిగా నరికి వేస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడమే లేదు. ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పోతిరెడ్డి పల్లె నుండి కొనరావుపేట్ వెళ్లే మార్గంలో వరి చేనుకు నీడ వస్తుందనే పేరుతో కొమ్మలు కొట్టాల్సిన ఆ రైతులు మొత్తానికి మొత్తంగా చెట్లనే నరికి వేశారు,కంటి తుడుపు చర్యగా పంచాయతీ కార్యదర్శి కేవలం 2000 రూపాయల జరిమానా విధించి చేతులు దులిపేస్తున్నారు. అదేవిధంగా కోరుట్ల పేట నుండి గంభీరావుపేట్ వెళ్లే మార్గంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నుండి చెరువు కట్ట వరకు పంట చేనుకు నీడ వస్తుందనే పేరుతో రైతులు కొమ్మలకు బదులు పూర్తిగా చెట్లను నరికి వేశారు. అంత జరిగిన ఆ పంచాయతీ కార్యదర్శికి గాని ఆ గ్రామ సర్పంచ్ గాని పట్టించుకున్న పాపాన పోలేదు,అదేవిధంగా కిష్టం పల్లి నుండి కిషన్ దాస్ పేట వరకు ఎల్లారెడ్డిపేట రెండో బైపాస్‌లో రోడ్డుకు ఇరువైపులా వేల రూపాయలు ఖర్చు చేసి పెంచిన చెట్లను విద్యుత్ లైన్ పేరుతో విద్యుత్తు లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను కొట్టే బదులు పూర్తిగా చెట్లను నరికి వేశారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ కెసిఆర్ నగర్లో పెంచిన చెట్లను బోనాల పండుగ పేరుతో పూర్తిగా నరికి వేశారు. చెట్లను నరికిన వారిని అడిగే నాథుడే లేడు ఇలా మండలంలోని వివిధ గ్రామాలలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి చెట్లను పెంచుడెందుకు ఇలా చెట్లను నరికివేసుడెందుకు సంబంధిత అధికారులకే తెలియాలి జిల్లా కలెక్టర్ కె తెలియాలి. మరి నరికిన వారి పైన చర్యలు ఏవి అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు, చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోకుంటే ఇదేవిధంగా మండలంలో విచ్చలవిడిగా చెట్లు నరికివేతకు గురి అయ్యే ప్రమాదాలు లేకపోలేదని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు.

# ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 12 :** ఈ నెల 13వ తేదీన జిల్లాలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయాన్ని డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్, ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ నెల 13వ తేదీన ఉదయం జిల్లాలోని దండేపల్లి మండలం శ్రీ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం పునర్నిర్మాణం, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో సింగరేణిలో వైద్య పరంగా విధులు నిర్వహించలేని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తారని, సాయంత్రం శ్రీరాంపూర్ ఏరియాలో ఓపెన్ కాస్ట్ గనులను పరిశీలిస్తారని, అనంతరం మంచిర్యాల పట్టణంలో శ్రీ విశ్వనాథ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని వేంపల్లి ప్రాంతంలో గల పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను డి.సి.పి భాస్కర్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్ ను సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

**-చిన్నారులను పనికి కాదు బడికి పంపాలి**
**-ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి యోగి జానకి**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 12 :** బాల్యంలో చిన్నారులను పనులకు కాకుండా బడులకు పంపించి విద్యా వంతులుగా తీర్చిదిద్దాలని ధర్మపురి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి యోగి జానకి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేటలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం లీగల్ ఎయిడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాల కార్మికవ్యవస్థ సమాజానికి మచ్చలాంటిదని, చిన్నారి బాలబాలికలను పనికి పంపి కార్మికులుగా తయారు చేయవద్దని బడికి పంపించి నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా తల్లిదండ్రులు, అధికారులు కృషి చేయాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని, బాలకార్మికచట్టంపట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,బాల్యవివాహాలనివారణ,చిన్నారుల హక్కుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకుసమాచారం అందించాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి,సీఐ రాంనర్సింహా రెడ్డి, ఎస్ ఐ ఉదయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల రమేష్, జనరల్ సెక్రటరీ రామడుగు రాజేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాలరమేష్, న్యాయవాదులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళలకి ఇందిరమ్మ చీరల పంపిణీ



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 12 :** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు దావస్వాతి రమేష్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్, కౌన్సిలర్లు గాలి సుమలత, చింతల వసంత, కల్పన జంగం, ఇప్పకుమారస్వామి, శ్రావణ్, మేడి పున్నం చంద్రు, లతోపాటు మున్సిపల్ రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా సంఘర్ష రవీందర్ నియామకం



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 12 :** బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్ గా భీమిని మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘర్ష రవీందర్ ను నియమించారు. ఈ సందర్భంగా శనివారం నూతన వైస్ చైర్మన్ సంఘర్ష రవీందర్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆశీస్సులు పొందారు. నియోజకవర్గంలోని రైతులకు, వ్యాపారులకు న్యాయం చేకూరుస్తానని, పదవి కట్టబెట్టిన కాంగ్రెస్ పార్టీకి వన్నె తెస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిని మండల నాయకులు పులగం సతీష్, సాయికుమార్, శంకర్, సంపత్, భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 12 :** కమాన్‌పూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు శనివారం అంతరాయం ఉంటుందని ఎన్ పి డి సి ఎల్ సబ్ స్టేషన్ ఎఇ అశోక్ కుమార్ తెలిపారు. కమాన్ పూర్, సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు సబ్ స్టేషన్ లో మరమ్మతులు దృశ్య ఈ అంతరాయం ఏర్పడుతుందని దీనికి గాను పెంచికలపేట, కమాన్ పూర్ పట్టణం, గుండారం రాజాపూర్, జూలపల్లి సిద్ది పల్లె గ్రామాల్లో విద్యుత్కు అంతరాయం ఏర్పడుతుందని దీనికిగాను వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## కిడ్స్ వావ్ స్కూల్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి, నిర్మల్, జూన్, 12 :** నిర్మల్ పట్టణంలోని రాం నగర్‌లో నూతనంగా ఏర్పా టు చేసిన కిడ్స్ వావ్ స్కూల్‌ను నిర్మల్ నియోజక వర్గ ఇంచార్జ్ కూచాడి. శ్రీహరి రావుతో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్పీ రాజు,గోపు గోపి,పెండం శ్రీనివాస్,లక్కాకుల హరీష్, రాఘవేంద్ర చారి స్థానిక ప్రజాప్రతినిధులు,స్కూల్ యాజమాన్యం మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నవ్వుల నందనవనం... వేద విజ్ఞాన నిలయం...ముదిగంటి జీవన సారం

## -విద్యా వైతాళికుడు... వైదిక వాఙ్మయ స్ఫూర్తి ముదిగంటి

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494



తెలంగాణ వైతాళికుల చరిత్రలో విద్యా వికాసానికి, సాహిత్య సౌరభాల వ్యాప్తికి తమ జీవితాలను అంకితం చేసిన ధన్యజీవులు కొందరే ఉంటారు. ఆ అరుదైన మహనీయుల వరుసలో అగ్రభాగాన నిలిచే నిగర్వి, విద్యావేత్త, వైదిక వాఙ్మయ నిర్వాహకుడు, హాస్య నిధి ముదిగంటి నర్సింహారెడ్డి.తెలంగాణ విద్యా, సాహిత్య, సాంస్కృతిక చైతన్య చరిత్రలో కొన్ని వ్యక్తిత్వాలు కేవలం వ్యక్తులుగా కాక,ఒక తరాన్ని నడిపించిన యుగప్రతీకలుగా నిలుస్తాయి. తమ మేధస్సును, వ్యక్తిగత జీవితాన్ని సమాజ శ్రేయస్సుకు అంకితం చేసి, విద్యా వికాసానికి, మాతృభాషా పరిరక్షణకు, వైదిక వాఙ్మయ వ్యాప్తికి నిరంతరం కృషి చేసిన మహనీయులు ప్రతి శతాబ్దం లోనూ అరుదుగానే ఉద్భవిస్తారు. అలాంటి అరుదైన బహుముఖ ప్రజ్ఞాశాలీ, విద్యావేత్తా, సృజనాత్మక నవలా రచయితా, హాస్య సాహిత్య స్రష్టా, వైదిక వాఙ్మయ ప్రచారకుడూ అయిన ముదిగంటి వెంకట నర్సింహారెడ్డి ఈ కోవకే చెందుతారు. ఇటీవల 2026 జూన్ 8న ఆయన తన 87వ ఏట పరమపదించడంతో తెలంగాణ విద్యా, సాహిత్య, ఆధ్యాత్మిక రంగాలు ఒక మహోన్నత శిఖరాన్ని కోల్పోయాయి.ఒకే జీవిత కాలంలో ఒక వ్యక్తి ఎన్ని రకాల విభిన్న రంగాలలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన ముద్రను వేయవచ్చో నిరూపించిన అపూర్వ ఉదాహరణ ఆయన ప్రస్థానం. జగిత్యాల సమీపంలోని తక్కలపెల్లి గ్రామంలో 1939వ సంవత్సరంలో ఒక సంప్రదాయ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ముదిగంటి నర్సింహారెడ్డి, బాల్యం నుంచే చదువుపై, తెలుగు భాషపై, సామాజిక అంశాలపై ప్రత్యేకమైన ఆసక్తిని పెంపొందించు కున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో, అంటే 1960 ప్రాంతంలో విద్యా సంస్థల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలను ప్రభుత్వం రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ జరిగిన విద్యార్థి ఉద్యమాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. ప్రజాస్వామ్య విలువల పట్ల, విద్యార్థుల హక్కుల పట్ల ఆయనకున్న నిబద్ధతకు ఆనాటి ఉద్యమ భాగస్వామ్యమే తొలి నిదర్శనం. విద్యార్థి దశలోనే ఇటువంటి సామాజిక చైతన్యం అలవడిన ఆయన, తర్వాతి కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జరిగిన సాంస్కృతిక,సామాజిక ఉద్యమాల్లో ఒక ప్రధాన శక్తిగా ఎదిగారు. ఉన్నత చదువులు పూర్తి చేసిన అనంతరం ముదిగంటి నర్సింహారెడ్డి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నారు. నాటి రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, అది సమాజ నిర్మాణానికి అత్యంత ప్రభావవంతమైన సాధనమని ఆయన బలంగా నమ్మారు.ఒక సాధారణ పాఠశాల ఉపాధ్యాయుడిగా ప్రారంభమైన ఆయన సుదీర్ఘ ప్రయాణం,విద్యాశాఖలో క్రమక్రమంగా పదోన్నతులు పొందుతూ మండల విద్యాధికారి (ఎమ్ఈఓ) స్థాయి వరకు సాగింది.పదవులు,హోదాలు మారినప్ప టికీ ఆయనలోని నిరాడంబరత, నిబద్ధత ఎన్నడూ చెదరలేదు. విద్యార్థుల్లో కేవలం మార్కులు, ర్యాంకులు సాధించడం కాకుండా, వారిలో విశిష్టమైన వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, దేశభక్తి, క్రమశిక్షణలను పెంపొందించడమే అసలైన విద్యా విధానమని ఆయన నిరూపించారు. ఈ విద్యా తత్వంతోనే ఆయన కరీంనగర్, జగిత్యాల పరిసర ప్రాంతాల్లోని అనేక ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల అభివృద్ధికి అహర్నిశలూ శ్రమించారు.ముఖ్యంగా జగిత్యాల ప్రాంతంలో సరస్వతీ విద్యాలయం, వాణీ జూనియర్ కళాశాల,విద్యా విద్యాసంస్థల స్థాపన, వాటి విస్తరణ, మూలస్తంభాల బలోపేతంలో ఆయన పాత్ర అద్వితీయమైనది. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు సైతం విలువలతో కూడిన నాణ్యమైన జాతీయ విద్యా విధానాన్ని అందించాలన్న సత్సంకల్పంతో ఆయన అనేక విద్యా విస్తరణ కార్యక్రమాలను స్వయంగా భుజాన వేసుకున్నారు. ఈ క్రమంలో ప్రముఖ విద్యావేత్త కాసుగంటి సుధాకర్‌రావు మార్గదర్శకత్వం ముదిగంటి ఆలోచనా విధానంపై, జీవన గమనంపై గాఢమైన ప్రభావం చూపింది.విద్యా పరిపాలనలో కఠినమైన క్రమశిక్షణను పాటిస్తూనే, మానవీయ కోణాన్ని, నిరుపమాన సేవాభావాన్ని ఎలా సమన్వయం చేయాలో ఆయన సుధాకర్‌రావు సాన్నిహిత్యంలోనే నేర్చుకున్నారని ఆయన సమకాలీనులు తరచూ గుర్తుచేసు కుంటుంటారు. ముదిగంటి నర్సింహారెడ్డి జీవితంలో జగిత్యాలలో సుదీర్ఘకాలం నిర్వహించిన "కౌసల్య తెలుగు పండిత కళాశాల" ఒక విశిష్టమైన,చారిత్రాత్మకమైన అధ్యాయం గా నిలిచిపోతుంది. మాతృభాష అయిన తెలుగు ప్రాభవాన్ని కాపాడాలన్నా, రాబోయే తరాలకు భాషా సౌందర్యాన్ని అందించాలన్నా మొదట నిబద్ధత కలిగిన తెలుగు పండితులు అవసరమని ఆయన గ్రహించారు. ఈ లక్ష్యంతోనే స్థాపించబడిన కౌసల్య తెలుగు పండిత కళాశాల ద్వారా ఆయన దాదాపు రెండు మూడు దశాబ్దాల పాటు వేలాది మంది గ్రామీణ యువతీ యువకులకు తెలుగు పండిత శిక్షణ (టీపీటీ) ఇచ్చి, వారిని ఆదర్శ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దారు. నేడు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వందలాది ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న వేలాది మంది తెలుగు ఉపాధ్యాయులు ముదిగంటి నర్సింహారెడ్డి గారి చేతుల మీదుగా,ఆయన ప్రత్యక్ష మార్గదర్శకత్వం లో శిక్షణ పొంది వెలుగొందినవారే కావడం విశేషం. ఒక సమర్థుడైన ఉపాధ్యాయుడు వందలాది మంది విద్యార్థుల జీవితాలను, తద్వారా సమాజ భవిష్యత్తును సానుకూలంగా ప్రభావితం చేయగలడనే దృఢ విశ్వాసం తో ఆయన ఉపాధ్యాయ శిక్షణను కేవలం ఒక కోర్సులా కాకుండా ఒక పవిత్ర సామాజిక ఉద్యమంగా మలిచి నడిపించారు. ముదిగంటి నర్సింహారెడ్డి సాహితీ ప్రస్థానాన్ని లోతుగా పరిశీలిస్తే, సాహిత్యం ఆయనకు కేవలం ఒక వినోద కాలక్షేపమో లేదా అప్పుడప్పుడు రాసే ఒక అభిరుచో కాదని, అది ఆయన అస్తిత్వంలోనే ఒక భాగమని, జీవిత ధ్యేయమని స్పష్టమవుతుంది. దాదాపు అరవై సంవత్సరాల క్రితమే, అంటే జగిత్యాల ఒక చిన్న తాలూకా కేంద్రంగా ఉన్న రోజుల్లోనే, అక్కడి స్థానిక విజయలక్ష్మి ప్రెస్‌లో ముద్రితమై వెలువడిన "ప్రణయ పవనాలు-పరితప్త హృదయాలు" అనే ఉద్గ్రంథ సామాజిక-కాల్పనిక నవల ఆయన అసాధారణ సృజనాత్మక ప్రతిభకు అద్దం పడుతుంది.ఆధునిక రవాణా, కమ్యూనికేషన్ సౌకర్యాలు లేని ఆ కాలంలో,ఒక చిన్న వెనుకబడిన గ్రామీణ పట్టణం నుండి నవలా రచయితగా ఎదగడం, ఆ నవలను ముద్రించి పాఠకుల చెంతకు చేర్చడం అంత సులువైన విషయం కాదు. అప్పటివరకు కేవలం చదువరుల పట్టణంగా, పండితుల నిలయంగా మాత్రమే పేరున్న జగిత్యాల ప్రాంతంలో ఆధునిక వచన నవలా రచనకు శ్రీకారం చుట్టిన తొలి తరం మార్గదర్శక రచయితల్లో ముదిగంటి నర్సింహారెడ్డి అగ్రగణ్యుడిగా నిలిచారు.తొలి దశలో యువతను ఆకట్టుకునే కాల్పనిక రచనలు, మానవీయ సంబంధాల చుట్టూ తిరిగే ప్రేమకథలు, సామాజిక ఇతివృత్తాలతో కూడిన కథనాలు రచించిన ఆయన, మధ్య వయస్సు వచ్చేసరికి హాస్య సాహిత్యాన్ని తన ప్రధాన రచనా ప్రక్రియగా ఎంచుకున్నారు. నిత్యజీవితం లోని మానసిక ఒత్తిడులను, కష్టాలను దూరం చేయడానికి నిర్మలమైన నవ్వు ఒక అద్భుతమైన దివ్యౌషధమని ఆయన బలంగా విశ్వసించారు. అందువల్లనే ఆయన హాస్యాన్ని కేవలం చౌకబారు వినోద సాధనంగా మార్చకుండా, సామాజిక చైతన్యానికి, మానవ వికాసానికి ఒక సముచిత సాధనంగా మలిచారు. నిత్య సమాజంలో మనం చూసే విచిత్ర సంఘటనలు, లౌక్యాలు, మానవ నైజంలోని బలహీనతలు, సమకాలీన సామాజిక వైరుధ్యాలను అత్యంత చమత్కారంగా,ఎవరినీ నొప్పించకుండా చిత్రితం చేస్తూ ఆయన అనేక హాస్య కథలను, వ్యంగ్య వ్యాసాలను, జోకుల సంకలనాలను పుస్తక రూపంలో వెలువరించారు. ఆయన ప్రతి హాస్య రచన వెనుకా ఒక అంతర్లీనమైన నైతిక సందేశం ఉండేది, వ్యవస్థలోని లోపాలపై సూటియైన విమర్శ ఉండేది, పాఠకుడిని నవ్విస్తూనే ఆలోచింపజేసే తత్వం ఉండేది.ఆయన నిరుపమాన సాహిత్య కృషికి గుర్తింపుగా, తెలుగు సాహిత్య జగత్తులో అత్యున్నతమైన జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్న మహాకవి డాక్టర్ సి. నారాయణరెడ్డి (సినారె) గారి చేతుల మీదుగా ముదిగంటి నర్సింహారెడ్డి రచించిన పలు గ్రంథాలు ఆవిష్కృతం కావడం విశేషం. 1975వ సంవత్సర ప్రాంతంలో, నాటి కరీంనగర్ జిల్లాలోని మల్యాల గ్రామానికి డాక్టర్ సి. నారాయణరెడ్డి గారిని స్వయంగా ఆహ్వానించి, ముదిగంటి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ సాహిత్య సభ నాటి సాంస్కృతిక చైతన్యానికి మచ్చుతునక. గ్రామీణ ప్రాంత ప్రజల్లో, ముఖ్యంగా సామాన్యుల్లో సాహితీ అభిరుచిని, భాషాభిమానాన్ని పెంపొందించేందుకు ముదిగంటి చేసిన ఆ వినూత్న ప్రయత్నం అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విశేష చర్చనీయాంశమైంది. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, రాజ్యసభ సభ్యుడైన సినారెను గ్రామీణ సాంప్రదాయ పద్ధతిలో అలంకరించిన ఎడ్లబండ్ల ఊరేగింపుతో సభా వేదికకు తీసుకెళ్లిన ఆ చారిత్రాత్మక సంఘటనను నేటికీ కరీంనగర్, జగిత్యాల జిల్లా సాహిత్య వర్గాలు ఎంతో గర్వంగా స్మరించు కుంటాయి.సాహిత్య కారుడిగా, హాస్య రచయితగా రాష్ట్రవ్యాప్త గుర్తింపు పొందిన తరువాత, ముదిగంటి నర్సింహారెడ్డి గారి శేష జీవితంలో ఒక అద్భుతమైన మరియు అత్యంత విశేషమైన మలుపు చోటుచేసుకుంది. అది ఆధ్యాత్మిక, వైదిక వాఙ్మయ రచనల వైపు ఆయన చిత్తం మళ్లడం. భారతీయ సనాతన సంస్కృతికి, జీవన విధానానికి మూలాధారాలైన వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలపై ఆయన లోతైన అధ్యయనాన్ని, పరిశోధనను ప్రారంభించారు. కేవలం పండితులకే పరిమితమై, సంస్కృత భాషా ప్రాకారాల వెనుక సామాన్యుడికి అందనంత దూరంలో ఉన్న వేద విజ్ఞానాన్ని, ప్రతి సాధారణ గృహస్థుడికీ అర్థమయ్యే రీతిలో సరళంగా అందించాలనే పవిత్ర సంకల్పం ఆయనలో అంకురించింది. దీని ఫలితంగానే ఆయన చతుర్వేదాలైన ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణ వేదాలకు తెలుగులో అత్యంత సరళమైన,స్పష్టమైన వచనానువాదాలను సుదీర్ఘకాలం శ్రమించి గ్రంథస్థం చేశారు. వేదాలలోని గంభీరమైన మంత్రార్థాలను, విశ్వజనీనమైన తాత్విక సూత్రాలను సామాన్య పాఠకుడి మేధస్సుకు సైతం సులభంగా అవగతమయ్యే శైలిలో వివరిస్తూ ఆయన రూపొందించిన వేద సంపుటాలు నేడు తెలుగు ఆధ్యాత్మిక గ్రంథాలయంలో మైలురాళ్లుగా నిలిచాయి.వేదాల అనువాదంతోనే ఆగకుండా, ఉపనిషత్తులలోని పరమార్థాన్ని సామాన్యులకు చేర్చడం కోసం "అమృతోపనిషత్తులు" అనే పేరుతో రెండు బృహత్తర భాగాలను వెలువరించి,భారతీయ వేదాంత సారాన్ని సరళీకరించారు.అలాగే హిందూ తత్వశాస్త్రంలో అత్యంత కఠినమైనవిగా భావించే బాదరాయణుని బ్రహ్మసూత్రాల నాలుగు అధ్యాయాలకు సూటియైన, ప్రతీ ఒక్కరూ చదవదగ్గ సరళ వ్యాఖ్యానాన్ని అందించారు. వ్యాస మహర్షి ప్రోక్తాలైన అష్టాదశ (18) పురాణాలను సామాన్యులు చదవడానికి వీలుగా సంగ్రహ రూపంలో తెనుగీకరించి ప్రచురించారు. వీటికి తోడు హైందవ సంస్కృతికి రెండు కళ్ల లాంటి రామాయణ, మహాభారత ఇతిహాసాలను ఎక్కడా మూల కథ దెబ్బతినకుండా వచన రూపంలో అందించి, ఆధునిక తరానికి సులభ పఠన యోగ్యంగా మార్చారు. వేదాలు, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, పురాణాలు, ఇతిహాసాల వంటి విస్తృత వైదిక వాఙ్మయంపై ఒకే ఒక వ్యక్తి తన జీవితకాలంలో ఇంతటి భారీ సాహిత్య సేవ చేయడం కేవలం ఒక అద్భుతం మాత్రమే కాదు, అది ఈశ్వర సంకల్పంగానే భావించాల్సి ఉంటుంది.సంస్కృత భాషలో నిక్షిప్తమై ఉన్న ప్రాచీన ఆధ్యాత్మిక వేదాంత సంపదను తెలుగులోకి అనువదించడం అనేది సాధారణమైన విషయం కాదు. దానికి కేవలం భాషా పరిజ్ఞానం ఉంటే సరిపోదు; మూల గ్రంథాలపై సంపూర్ణ పాండిత్యం, సంస్కృత సమాస పటిమ, తెలుగు వచన నిర్మాణ నైపుణ్యం మరియు అన్నింటికీ మించి లోతైన తాత్విక అనుభవ పూర్వక అవగాహన అవసరం. ఈ విశిష్ట లక్షణాలన్నీ ముదిగంటి వెంకట నర్సింహారెడ్డి గారిలో సమన్వయంగా ఉండటం వల్లే ఆయన ఈ మహత్తర భగవత్ కార్యాన్ని విజయవంతంగా, నిరాటంకంగా పూర్తి చేయగలిగారు. తన జీవితాంతం, ముఖ్యంగా చివరి రెండున్నర దశాబ్దాల కాలాన్ని ఆయన దాదాపుగా ఈ ఆధ్యాత్మిక గ్రంథాల రచన, వాటి సంపాదన, ప్రమరణ మరియు ప్రచార కార్యక్రమాలకే పూర్తిగా అంకితం చేశారు. ఆయన ముద్రించిన వేద పుస్తకాలు ఎన్నో నగరాలు, గ్రామాల్లోని దేవాలయాలకు, గ్రంథాలయాలకు చేరి వేద విజ్ఞాన జ్యోతులను వెలిగిస్తున్నాయి. వ్యక్తిగత జీవన విధానంలో ముదిగంటి నర్సింహారెడ్డి అత్యంత నిరాడంబరుడు, నిగర్వి. సమాజంలో ఎంతో కీర్తి ప్రతిష్ఠలు, అధికార పదవులు, సాహిత్య గౌరవాలు దక్కినప్పటికీ ఆయన తన సహజసిద్ధమైన వినమ్ర స్వభావాన్ని, నిగర్వి తనాన్ని ఎన్నడూ విడిచిపెట్టలేదు. జగిత్యాల పట్టణంలో ఎవరైనా యువ రచయితలు, కవులు తమ తొలి పుస్తకాలను పట్టుకుని ఆయన వద్దకు వెళ్తే, వారిని ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించి, ఆ రచనలను చదివి, తగిన సలహాలు ఇస్తూ ప్రోత్సహించడం ఆయనకు అలవాటు. స్థానికంగా జరిగే చిన్న చిన్న సాహిత్య సభల నుంచి పెద్ద పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనాల వరకు ప్రతీ చోటా ఆయన ఉత్సాహంగా పాల్గొని తన ప్రసంగాల ద్వారా చైతన్యాన్ని నింపేవారు. విద్యా కార్యక్రమాలకు, పేద విద్యార్థుల చదువులకు సహాయం చేయడం ఆయన దినచర్యలో ఒక అంతర్భాగంగా ఉండేది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాల విద్యా చైతన్యం పెంపొందించడానికి, అందులోనూ బాలికల ఉన్నత విద్యాభివృద్ధికి ఆయన చూపిన ప్రత్యేక శ్రద్ధ, చేసిన నిశ్శబ్ద సహాయాలు ఎందరికో ఆదర్శంగా నిలిచాయి. సమకాలీన తెలంగాణ సమాజంలో విద్యా వికాసం, తెలుగు భాషా చైతన్యం, వేద విజ్ఞాన ప్రచారం, మరియు ఉత్తమమైన హాస్య సాహిత్య పరిరక్షణ గురించి ఎప్పుడు చర్చించినా, ఎక్కడ పరిశోధనలు జరిగినా ముదిగంటి వెంకట నర్సింహారెడ్డి గారి పేరును విస్మరించడం ఎవరికీ సాధ్యం కాదు. ఒకవైపు నిబద్ధత కలిగిన విద్యా పరిపాలకుడిగా ప్రభుత్వ విద్యా ప్రమాణాలను పెంచిన అధికారిగా, మరోవైపు ఉపాధ్యాయ శిక్షకుడిగా వేలాది మంది ఆదర్శ గురువులను సృష్టించిన సృష్టికర్తగా, ఇంకోవైపు ఆధునిక నవలా రచయితగా జగిత్యాల సాహిత్య బావుటాను ఎగురవేసిన సాహితీవేత్తగా, సరళమైన ఆధ్యాత్మిక గ్రంథకర్తగా ఆయన పోషించిన బహుముఖ పాత్రలు తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవి. విద్య ద్వారా ఎందరో జీవితాల్లో జ్ఞానపు వెలుగులు నింపినవాడు, వేద అనువాదాల ద్వారా సనాతన సంస్కృతిని జన బాహుళ్యంలో కాపాడినవాడు, చమత్కార హాస్య రచనల ద్వారా సమాజంలో నవ్వుల నందనవనాన్ని నిర్మించినవాడు, నిరంతర భాషా సేవ ద్వారా భావితరాల తెలుగు పాఠకులకు దిక్సూచిగా నిలిచినవాడు ముదిగంటి నర్సింహారెడ్డి. 2026 జూన్ 8న ఆయన భౌతికంగా మనకు దూరమైనప్పటికీ, ఆయన సృష్టించిన అక్షర సామ్రాజ్యం, ఆయన పెంపొందించిన విద్యా విలువలు, ఆయన అందించిన వేద విజ్ఞాన సంపద తరతరాల పాటు తెలంగాణ సమాజాన్ని ప్రగతి పథంలో ప్రభావితం చేస్తూనే ఉంటాయి. జగిత్యాల జిల్లా మరియు యావత్ తెలంగాణ రాష్ట్ర విద్యా, సాహిత్య, ఆధ్యాత్మిక, సాంస్కృతిక చారిత్రక పుటలలో ముదిగంటి వెంకట నర్సింహారెడ్డి గారి నామం చిరస్థాయిగా, అజరామరంగా నిలిచిపోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.